మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి:అదనపు కలెక్టర్

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమనికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 85 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను వివరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 9 దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి 76 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు, సంబంధిత మండల అధికారులు వారి పరిధిలోని దరఖాస్తులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రేపు క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నిస్థాయిల ఉద్యోగులు, అధికారులు అందరు ఇండోర్ స్టేడియంలో క్రీడా పోటీలలో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులందరు తమ పేర్లను ఓటరు జాబితాలో చెక్ చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

దళితుల్ని దగా చేసిన బిఆర్ఎస్..!!

డిసిసి అధ్యక్షుడు జిఎంఆర్

భూత్పూర్,ఆగస్టు28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని దళితుల్ని మోసం చేసిందని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) విమర్శించారు. తమ పార్టీ దళితుల సంక్షేమం కోసం చేవెళ్లలో చేపట్టిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను సమర్థిస్తూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లోని 12 అంశాలను అమలు చేస్తామని పేర్కొంటూ అంబేద్కర్ సాక్షిగా సోమవారం భూత్పూర్ పట్టణ కూడలిలో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు కెసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దళితున్ని సీఎం చేస్తామని చెప్పి ఇవ్వలేదని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, ఇవ్వకపోగా కాంగ్రెస్ హయాంలో దళితులకు ఇచ్చిన భూమిని తిరిగి లాక్కున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతోందని, దోచుకో దాచుకో అన్నట్లుగా సాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కెసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని తమ రాష్ట్ర నేత రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ జనాలు కాంగ్రెస్ వైపుగా మొగ్గు చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, హరియానాయక్, గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయకుమార్, లక్ష్మికాంత్‌రెడ్డి, సంజీవ రెడ్డితో పాటు ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు జిఎంఆర్, కెఎస్ఆర్ తదితరులు


సమావేశంలో మాట్లాడుతున్న జిఎంఆర్

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి..

- వినతులు స్వీకరించిన కలెక్టర్ జి రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త : ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ జి రవినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవంలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై తాసిల్దార్లకు వివరిస్తూ మండల స్థాయిలో తీసుకున్న చర్యలపై అడిగారు. మరికొన్ని సమస్యలను జిల్లా కలెక్టరే ఎండార్స్ చేస్తూ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకునేందుకు ఆదే శించారు. కాగా ఫిర్యాదులు ఎప్పటి కప్పుడు పరిష్క రించాలని జిల్లా, మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అదన పు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జెడ్పీ సీఈవో జ్యోతి, డీఆర్‌వో రవికుమార్, డీపీవో వెంకటేశ్వర్లు ఫిర్యాదులను స్వీకరించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

బారులుదీరిన ఫిర్యాదుదారులు

జాతీయ రహదారులు అభివృద్ధికి చిహ్నాలు..

-నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు

కల్వకుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త: జాతీయ రహదారులు అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తాయని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి 167కే నిర్మాణ పనులను సోమవారం అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణ పనులను నాణ్యతగా నిర్మించాలని గుత్తేదారులకు సూచించారు. కల్వకుర్తి-కొల్లాపూర్-నంద్యాల జాతీయ రహదారి 167కే మంజూరుకు ఎంతగానో కృషి చేశానని, పనులు శరవేగంగా కొనసాగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ సాగనున్న కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి నిర్మాణం వల్ల హైదరాబాద్ నుంచి తిరుపతికి మధ్య దూరం 86 కిలో మీటర్ల తగ్గనుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం మరింత ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు రుక్మొద్దిన్, నాయకులు సామ చెన్నకేశవ, రాంరెడ్డి, పాండురంగారెడ్డి, పరుశరాములు, నాయకులు ఉన్నారు.

జాతీయ రహదారి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

కురువ యాదవులకు గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిట్టెం

మాగనూరు,ఆగస్టు 28 ప్రభాతవార్త : మగనూరు మండల కేంద్రంలోని కొలుపూరు గ్రామంలో గొల్ల కురువ యాదవులకు రెండవ దశ పంపిణీలో భాగంగా 12 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధిలో భాగంగా గొల్ల కురువ యాదవులకు ఆర్థికంగా, సామాజికపరంగా అభివృద్ధికి రావాలని కెసిఆర్ తలపెట్టిన గొర్ల పంపిణీ కార్యక్రమం ద్వారా వారికి అభివృద్ధిలోకి వస్తారని ఆశిస్తూ రాష్ట్రంలోని ప్రజలందరిని దృష్టిలో పెట్టుకుని చేశారు. కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా అమలులో ఉన్నాయని ఈ పథకాల ద్వారా ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే కార్యక్రమంలో చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జడ్పీటిసి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ కడుమూరు ఎల్లారెడ్డి, ఈశ్వర్ యాదవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సాయిచంద్ కుటుంబానికి సీఎం కేసీఆర్ అండ..

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్.. - పార్టీ తరఫున రూ.50లక్షల చెక్కులు పంపిణీ

మహబూబ్‌నగర్‌బ్యూరో,అమరచింత ఆగస్టు 28, ప్రభాతవార్త : ప్రముఖగాయకుడు,కవి,ఉద్యమకారుడు సాయిచంద్ మరణం తెలంగాణకు తీరనిలోటని,సాయిచంద్ కుటుంబానికి సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింతలోని దివంగత సాయిచంద్ ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ తరఫున ఆయన తండ్రి వెంకట్రాములుకు రూ.25లక్షలు, సోదరి ఉజ్వలకు రూ.25లక్షల చెక్కులను విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభీవాణీదేవికి అందజేశారు. ఈసందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యం చేయడంతో సాయిచంద్ ఎంతో గొప్ప పాత్ర పోషించాడని, రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ సాయి తనదైన ముద్ర వేశాడని గుర్తుచేశారు. ఆయన మన మధ్య లేకున్నా పాట రూపంలో చిరకాలం గుర్తుండిపోతారని పేర్కొన్నారు. సాయిచంద్ అకాల మరణం చెందిన ఆయన కుటుంబానికి సర్కారు అండగా ఉందని, సాయిచంద్ భార్యకు కార్పొరేషన్ పదవి ఇచ్చారని, అంతేకా కుండా పిల్లలకు రూ.కోటి సాయం అందించారని చెప్పారు. సాయి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

సాయిచంద్ తండ్రి, చెల్లెలుకి రూ.25లక్షల చొప్పున చెక్కులను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విప్ బాల్కసుమన్

తెలంగాణ యుద్ధవీరుడు సర్దార్ హనుమప్పనాయుడు..

సర్దార్ హనుమప్ప నాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డికె భరత్‌సింహారెడ్డి

ఇటిక్యాల,ఆగస్టు 28 ప్రభాతవార్త : దక్కన్ తెలంగాణ యుద్ధవీరుడు సర్దార్ అనుమప్పనాయుడు వీరత్వం, ధీరత్వం తెగింపుకు మూలపురుషుడైన సర్దార్ హనుమప్ప నాయుడుని యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డికె భరత్‌సింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బి. వెంగన్నపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సర్దార్ హనుమప్ప నాయుడు విగ్రహాన్ని నెలకొల్పగా విగ్రహావిష్కరణ ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డికె భరత్‌సింహారెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న సర్దార్ హనుమప్పనాయుడు నిలువెత్తు విగ్రహాన్ని గ్రామంలో ఆవిష్కరించడం గర్వకారణంగా ఉందన్నారు. గ్రామస్తులు ఐకమత్యంతో తనసొంత గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వారి అడుగుజాడల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను - మిగతా2లో..


సర్దార్ హనుమప్ప నాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డికె భరత్‌సింహారెడ్డి, పాల్గొన్న వాల్మీకి నేతలు

అట్టహాసంగా మెడికల్ కళాశాల స్నాతకోత్సవం..!

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన ఎంబిబిఎస్ విద్యార్థుల 2వ స్నాతకోత్సవ కార్యక్రమానికి (2017వ బ్యాచ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవడం వల్లనే మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయ్యాయని, ప్రత్యేకంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మెడికల్ కళాశాల మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాల అని, మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాలకు మంచి చరిత్ర ఉందని, ఉస్మానియా, గాంధీ తర్వాత అత్యంత పోటీ ఉన్న మెడికల్ కళాశాల మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాల అన్నారు. మహబూబ్‌నగర్‌కు మెడికల్ కళాశాల వచ్చిన తర్వాత, నర్సింగ్ కళాశాల తీసుకువచ్చామని, 500ల కోట్ల రూపాయలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరలోనే పూర్తి కానున్నదని తెలిపారు. ప్రభుత్వం వైద్య విద్యార్థులపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, విద్యార్థులు లక్ష్యాన్ని గొప్పగా ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధన కృషిచేయాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను మెడికల్ టూరిజంగా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు నుండి మహబూబ్‌నగర్‌కు సాధ్యమైనంత త్వరగా వచ్చేలా షాద్‌నగర్ వరకు సాధ్యమైనంత త్వరగా వచ్చేలా షాద్‌నగర్ వరకు ప్రస్తుతం ఉన్న మెట్రో ట్రైన్‌ను మహబూబ్‌నగర్ వరకు పొడిగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కోటి రూపాయలను వారం రోజుల్లో మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియం నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని, సాధ్యమైనంత త్వరగా దానిని మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి వైద్య, విద్య పట్టాలను బహూకరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ డా. రమేష్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్, ప్రిన్సిపల్ అకాడమిక్ డా. నవకళ్యాణి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ నావల్ కిశోర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి ప్రసాదరావు, డా. విజయ ఎల్దండి కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామీణులకు సేవలందించాలి

స్వరాష్ట్రంలో తొలి మెడికల్ కళాశాలగా మహబూబ్‌నగర్‌కు ప్రాముఖ్యత

పట్టాలు అందజేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

విద్యార్థులకు మెడికల్ పట్టాలను అందజేస్తున్న మంత్రి

పట్టాలు పొందిన విద్యార్థులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అమలు కాని హామీలు ఇస్తే అధికారం రాదు..

కర్ణాటక ప్రజలు చీదరించుకుంటున్నారు

మంత్రిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే అది మీపైనే పడుతుంది

మొదలు మీ టికెట్ లొల్లి తేల్చుకోండి

వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్

వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : అమలే కాని హామీలు ఇస్తే అధికారం వచ్చే రోజులు పోయాయని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని, మొన్నటికి మొన్న కర్ణాటకలో అలాగే అధికారం చేపట్టి ప్రజల చేత చెప్పు దెబ్బలు తింటున్నది మర్చిపోవద్దని వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో విలేఖరులతో సమావేశంలో మాట్లాడారు. మీ పార్టీ అంతర్గత సమావేశంలో రాష్ట్ర పరిశీలకుల ముందు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుని పరువు తీసుకున్న సున్నారెడ్డి, సన్నారెడ్డిలు నేడు ఏకమై ఐకమత్యంగా తిరుగుతామని శ్రీరంగపురంలో మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిన ఒకరు రెండు మూడు నెలలు ఖాళీగా ఉండి బిజెపికి పోవడానికి ప్రయత్నించి మళ్లీ కాంగ్రెస్‌లో చేరి నెల రోజులు గడవకముందే ఆ పార్టీలో కుంపటి పెట్టాడని, అలాంటి నేతలకు మంత్రి నిరంజన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మంత్రిపై బురద చల్లడానికి పోతే అది మీపైనే పడుతుందని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో హామీలలో అన్ని అమలు కానివే ఉన్నాయని నిరుద్యోగుల గురించి ఒకమాట కూడా లేదని అదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూస్తే దేశానికి ఆదర్శంగా ఉన్నాయని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి ఎంత అభివృద్ధి చేయడం జరిగిందని వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇక తెలంగాణలో వ్యవసాయ రంగం దేశానికే హైలెట్‌గా ఉందని ఈ అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి బిఆర్ఎస్‌కే పట్టం కట్టనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆయన వెంట ఉన్న కాంగ్రెస్ నేతలు ప్రజలను ఎన్నో విధాలుగా మభ్యపెట్టాలని చూసినా వారు మోసపోరని ఇకనైనా ఇలాంటి చిల్లర నాటకాలు ఆపివేయాలని హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణయాదవ్, రహీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్

అభివృద్ధి,అవకాశాలు రెండూ పెరిగాయి..

- ప్రైవేట్ పాఠశాలలుపాధ్యాయుల సమావేశంలో మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో ఉపాధి అవకాశాలు లేక వలస వెళ్లే పరిస్థితు ఉండేదని, కానీ ప్రస్తుతం అభివృద్ధితోపాటు అవకాశాలు పెరిగాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో పాలమూరు ఎంతో వెనుకబడ్డదని, సరైన విద్యుత్ సరఫరా, రోడ్లు, రవాణా వ్యవస్థ, మౌలిక సదుపాయాలు లేక జనం ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కానీ తెలంగాణ ఏర్పడ్డాక మహబూబ్‌నగర్ ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రైవేట్ టీచర్లకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్సీ వాణీదేవి,జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, సలహాదారు డా.మధుసూదన్‌రెడ్డి, సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ప్రైవేట్ టీచర్ల అసోసియేషన్ సభ్యులు

వర్షంకోసం కౌకుంట్ల,జీన్గరాలలో పూజలు..

- శివాలయాలలో వరణుడి కరుణకోసం ఘనంగా జలాభిషేకాలు

- నీటితో గర్భగుళ్ళు జలదిగ్బంధం

దేవరకద్ర,ఆగస్టు 28 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు జీన్గరాలలో సోమవారం ఆయా గ్రామస్థులు ఘనంగా జలాభిషేకాలు నిర్వహించారు. వర్షా కాలం ప్రారంభం అయినప్పటికి గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడం లేదు. దీంతో రైతులు వేసిన పంటలు ఎండాపోయే స్థితికి చేరుకొన్నాయి. దీంతో వర్షం కురవాలని ఆయా గ్రామస్థులు ఆయా శివాలయాలలో వరణుడి కరుణకోసం ఘనంగా ప్రత్యేక జలాభిశేఖ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలలో జలాభిషేకాలు నిర్వహించారు. శివలింగం మునిగేవరకు నీళ్ళను పోసి వర్షం కోసం ఆ వరణదేవుడ్ని వేడుకొన్నారు. శివాలయాలను జలదిగ్బంధం చేశారు. చిన్న,పెద్ద తారతమ్మం బేదం లేకుండా ప్రతిఒక్కరు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి బిందెలతో నీటిని తీసుకవచ్చి ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దీంతో శివనామస్మరణతో ఆయా గ్రామాలు మారుమ్రోగిపోయాయి. ఆయా గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కౌకుంట్ల లో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో శివాష్టకం,లింగాష్టకం, - మిగతా2లో..

కౌకుంట్లలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

జీన్గరాల శివాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు

ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన సదస్సు...

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణకు హరితహరం, ఆసరా పింఛను, బీసీ సంక్షేమ పథకం, మైనార్టీ సంక్షేమ పథకం, గృహలక్ష్మి, దళితబంధు, సంక్షేమ శాఖ ద్వారా హౌజ్ సైట్ పట్టాలు జీ.ఓ.నెంబరు 59,84 అమలు, కారుణ్య నియామకాలు వంటి సంక్షేమ పథకాలు జిల్లాల వారిగా అమలు, సాధించిన లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో 100 శాతం లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణకు హరితహరంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటడం జరుగుతుందని, రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం విజయవంతం చేయడం జరిగిందన్నారు. 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ లక్ష్యం మేరకు గొర్రెలు సేకరించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బి.సి., మైనార్టీ సంక్షేమ పథకాలు జిల్లాలో లబ్దిదారులను గుర్తించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి లబ్దిదారులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే లక్ష్యం మేరకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గృహలక్ష్మి ద్వారా వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు. దళితబంధు పథకం విషయంలో మాట్లాడుతూ నియోజకవర్గానికి 1100 చొప్పున టార్గెట్ ఇవ్వడం జరిగిందని, వచ్చిన ధరఖాస్తుల నుంచి అర్హులైన జాబితా రూపొందించుకోవడం జరిగిందన్నారు. గ్రౌండింగ్ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో కారుణ్య నియామకాల్లో కొంత మంది అభ్యర్థులు విదేశాల్లో ఉన్నారని, నలుగురు నాన్‌లోకల్ ఉన్నారని, కలెక్టరేట్ నుంచి ఇప్పటి వరకు 19 మందికి జిల్లా పరిషత్ నుంచి 25 మందికి జిల్లాలో నమోదు చేసుకున్నారని, పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నోటరీ చేసుకొని రిజిస్ట్రేషన్ కానీ ప్లాట్లకు క్రమబద్ధీకరించెందుకు ఇప్పటికే జిల్లాలో ప్రచారం నిర్వహించి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 125 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్‌లు కుమార్ దీపక్, సీతారామారావు, డీఎఫ్ఓ రోహిత్‌రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింగరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీవి. రమేష్, బి.సి. సంక్షేమ శాఖ అధికారి శ్రీదర్‌జీ, మైనార్టీ సంక్షేమ శాఖ

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునితను సోమవారం జిల్లా కోర్టులో జిల్లా ఎస్పీ రక్షితమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా స్థితిగతులపై, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై జిల్లా ప్రధాన న్యాయమూర్తితో చర్చించారు. కార్యక్రమంలో రెండవ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జానకి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, కోర్టు లైసెన్స్ అధికారి సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...

శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి:సీనియర్ సివిల్ జడ్జీ సబిత

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త:విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటూ శాస్త్ర సాంకేతిక రంగాలపై అభిరుచి కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జబ్జి సబిత తెలిపారు. తాడూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ సబిత మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలతో పాటు తమ బాధ్యతలు, విధుల గురించి తెలుసుకొని దేశ భవిష్యత్తు కోసం పాటు పడాలన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వంపెంచుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రావీణ్యం సాధించేలా కృషి చేయాలన్నారు. తమతో పాటు దేశ భవిష్యత్తుకు పాటు పడేలా విద్యార్థులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ ప్రవీణ్‌కుమార్, 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జీ మౌనిక, న్యాయవాదులు మధుసూదనరావు, బాబు పీయర్స్, శ్యాంప్రసాద్‌రావు, రామచంద్రయ్య, మాధవ లక్ష్మణ్, పీసి భవాని, ఆర్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఉన్నతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి:డీఈఓ గోవిందరాజులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉన్నతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు పరిచి విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కోసం ప్రతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమ సబ్జెక్టు టీచర్ల సహాయంతో కృషి చేయాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి జిల్లా స్థాయిలో ఉన్నతి శిక్షణపై ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొదటి సారిగా ఉన్నతి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు దోహదపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ షర్పుద్దిన్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్టాంగ్ టీచర్ వెంకటేశ్వర్ శెట్టి, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్లు తదితరులు ఉన్నారు.

స్పీడ్ పెంచిన వాకిటి శ్రీహరి

కృష్ణ,ఆగస్టు 28 ప్రభాతవార్త : మండలంలోని కున్సి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నారాయణపేట అధ్యక్షుడు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అందులో భాగంగా నూతన ప్రచార రథాలను ప్రారంభించారు. అనంతరం కున్సి గ్రామ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకుఎళ్లాలని ఇంటింటి ప్రచారం నిర్వహించాలని స్థానిక పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. నరసింహులు, క్రిష్ణ మండల అధ్యక్షులు రాజప్పగౌడ, కున్సి సర్పంచ్ శంకరమ్మ, అంజప్పగౌడ్, సిద్దప్ప, మాస్టర్ శివరాజప్ప, సాకార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, రహ్మతుల్లా, రవికుమార్, గోవర్ధన్, బన్నప్ప, నాగేందర్, నారాయణ, అన్వర్, వార్డుమెంబర్ జి. శరణప్ప, నల్లెశ్రీను, మాణిక్యప్ప, శివు, వెంకటప్ప, బి. శరణప్ప, మహదేవ్, వెంకటయ్య, మంగలి రాజు, రాజ్యం లక్ష్మప్ప, అశోక్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలపై అధ్యయనం చేయాలి..

ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 28 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ కేంద్ర ప్రభుత్వ ఎఎస్ఓలకు సూచించారు. సోమవారం 20మంది కేంద్ర ప్రభుత్వ సర్వీసుల నుండి శిక్షణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఏఎస్ఓలు ప్రజావాణి సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఏఎస్ఓలు నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో అంచనా వేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని, ప్రజల జీవన ప్రమాణాలు జరిగాయని, వాటన్నింటిని డేటా రూపంలో సేకరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో హరితహారం కింద నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంపింగ్ యార్డు వంటివి ఏర్పాటు చేశామని, గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎలా ఉన్నాయో చూడాలని తెలిపారు. గ్రామస్థాయిలో సుమారు 40 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని వారందరితో అన్ని వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ నిమిత్తం వచ్చిన ఏఎస్ఓలకు నాలుగు గ్రూపులుగా విభజించి నాలుగు మండలాలు కేటాయించి ఒక్కో మండలంలో నాలుగు గ్రామాలు కేటాయించడం జరుగుతుందని, ఒక ఇంఛార్జి అధికారితో పాటు, వారికి అవసరమైన సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్ డిఆర్‌డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జడ్పీ సీఈఓ జ్యోతి, డిపిఓ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ కె. రవికుమార్ ఉన్నారు.

హాజరైన ఏఎస్ఓలు

ఎట్టకేలకు మర్రిపల్లి, ఉప్పరిపల్లి రోడ్డుకు మహర్దశ..!

పరిశీలించిన డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు.. ప్రారంభమైన బిటి రోడ్డు పనులు..

మర్రిపల్లి,ఉప్పరిపల్లి మీదుగా వెళ్తున్న రోడ్డు అధ్వానంగా మారిన దృశ్యం

ఉప్పునుంతల,ఆగస్టు 28 ప్రభాతవార్త : తనసొంత గ్రామానికి రోడ్డు దెబ్బతిందని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దృష్టికి తీసుకెళ్లి ఉప్పునుంతల నుంచి మర్రిపల్లి, ఉప్పరిల్లి మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గం అధ్వాన్న స్థితిలో ఉండి, పాదచారులు నడవలేని స్థితి ఏర్పడిందని నిత్యం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లడం, ఆయనతో సంబంధిత పంచాయతీ అధికారులపై ఒత్తడి తీసుకొచ్చేలా నిమగ్నమై ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు కల నెరవేరిందని చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పట్లో, ప్రస్తుతం డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఆయన సతీమణి సత్తు రాధికారావు అప్పట్లో గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతూ మండల కేంద్రం నుంచి మర్రిపల్లి, ఉప్పరిపల్లి మీదుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి, ప్రస్తుతం ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని వ్యత్యాసం తగ్గుతుందని అధికారులు,అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు సహకారంతో బిటి రోడ్డు పనులు చేయించారు. బిసి వేసినప్పటి నుంచి రోడ్డు పట్ల సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డుమార్గం కంకర కొట్టుకుపోయి, గోతులు ఏర్పడి వాహన చోదకులు,పాదచారులు నరకయాతన పడ్డారు.ఈ మార్గంలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్, జడ్పీటిసి గ్రామాలు కావడం వారిపట్ల మార్గం గుండా వెళ్లిన ప్రతి ఒక్కరూ శాపనార్థాలు పెట్టిన దాఖలాలు ఉన్నాయి. పలు దఫాలుగా ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గువ్వల బాలరాజుకు డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపల్‌రావు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరైనప్పటికి జాప్యం కావడంతో కొంత ఆయా గ్రామాల ప్రజల అసహనానికి గురి కావడంతో తిరిగి మళ్లీ ప్రభుత్వ విప్ దృష్టికి ప్రజలు వివరించారు. డిసిసిబి డైరెక్టర్ కీలక పాత్ర పోషించడంలో సందేహం లేదని చెప్పవచ్చు. వెనువెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు,పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో మాట్లాడి టెండర్లు నిర్వహించాలని ఆదేశించారు. టెండర్లు పూర్తి అయినప్పటికి కొంత ఆలస్యం కావడంతో తిరిగి టెండర్లు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించడంతో డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ త్వరితగతిన పూర్తయ్యేలా కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో ఈప్రాంత వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.తమ ప్రాంతంలో ఇటువంటి నాయకుడు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు ఉండడంతోనే తమ గ్రామాలకు రోడ్డు మార్గం మెరుగుపడిందని, ఆయన చేసిన సేవలు మరువలేమని మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఎన్నో రోజులనుండి నరకం అనుభవించామని ఎమ్మెల్యే కృషితో భూపాల్‌రావులాంటి నాయకుడు మాకు లభించడంతో తమ కష్టాలు కడతేరుతాయని,అదృష్టంగా భావిస్తున్నామని ఆయాగ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికి డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు కల నెరవేరిందని చెప్పవచ్చు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరగబడదాం..తరిమికొడదాం బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు గద్వాల నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరగబడదా తరిమికొడదాం అనే ప్రోగ్రాం గద్వాల నియోజకవర్గంలో జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకుని బైక్ ర్యాలీతో కలెక్టర్ కార్యాలయం ముందు ఫ్లైవర్ పైనుంచి ప్రభుత్వ ఆసుపత్రి రాజీవ్ రోడ్డు నుంచి వైఎస్ఆర్ చౌరస్తా నుంచి రాయచూర్ రోడ్డు, రాజావీధి నుంచ గాంధి విగ్రహానికి పూలమాల వేసి ఎంఎఎల్‌డి కాలేజీ రోడ్డు నుంచి వైఎస్సార్ విగ్రహాలనికి పూలమాల వేసి రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాల వేసి కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీ తీశారు.కో ఆర్డినేటర్లు టిపిసిసి కార్యదర్శి విజయ్‌కుమార్, టిపిసిసి ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు ముఖ్యులు పాల్గొనగా గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కౌన్సిలర్ ఎంఎ ఇసాక్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జమాల్, జిల్లా ఎన్ఎస్‌యుఐ వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అలెగ్జాండర్, అధికార ప్రతినిధి నందు, మండల అధ్యక్షులు రఘునాయుడు, శ్రీకాంత్‌గౌడ్, విశ్వనాథరెడ్డి, ఇలియాస్, జాంగిర్, కౌసర్‌బేగ్, రాము, శివరాజ్, వెంకటేష్‌నాయక్, రాజు, రాము, అక్బర్, రంజిత్, గోపాల్, రామకృష్ణ, చాలామంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని రాస్తారోకో..

రాస్తారోకో నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : కాంట్రాక్టు ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్‌లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ఏఎఎన్ఎంల యూనియన్ ఏఐటియుసి కమిటి పిలుపు మేరకు రాజీవ్‌మార్గ్ 13వ రోజు సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ కూడలిలో తమను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో వాహనదారులకు ప్రయాణీకులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్నలు మాట్లాడారు. రెండు నెలలుగా కాంట్రాక్టు ఎఎన్ఎంలు శాంతియుత ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వివిధ ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఎఎన్ఎంలను చేయకపోవడం ఓటు బ్యాంకు స్వార్థ రాజకీయాలకు నిదర్శనంగా పేర్కొన్నారు. కరోనా సమయంలో ఎఎన్ఎంలు వీరోచిత సేవలకు దేవుళ్లుగా పోల్చిన కెసిఆర్ ఇప్పుడే రాక్షసులన్నట్లు చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వారి కృషికి కష్టానికి, త్యాగానికి విలువనిచ్చి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఆశన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకట్రాములు, ఎఎన్ఎం నాయకులు సరస్వతి పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త:ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావుతో కలిసి ఆయన జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 230 వినతులు స్వీకరించారు. అందులో 180 ధరఖాస్తులు ధరణివి కాగా 50 ధరఖాస్తులు విద్యా, పంచాయతీ రాజ్, మున్సిపల్, మహిళా, శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరణిలో వచ్చిన 100 ధరఖాస్తులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ సీతారామారావు ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ దరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి గుండె ఆపరేషన్ విజయవంతం..

గుండె ఆపరేషన్ విజయవంతం చేయించుకున్న బాలుడు

కోయిల్‌కొండ,ఆగస్టు 28 ప్రభాతవార్త : మండలంలోని కొత్లబాద్ గ్రామానికి చెందిన 9 సంవత్సరాల వయసులో గుండెకు రంధ్రం ఏర్పడి నడవలేని స్థితిలో ఉంటూ ఎన్నో ఇబ్బందులకు గురై ఇంటికే పరిమితమయ్యాడు. గుండెకు పడ్డ రంధ్రానికి ఆపరేషన్ చేయించుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టు తిరగడంతో ఆసుపత్రుల వైద్యులు గుండె ఆపరేషన్ చేయాలని బాలుడి తల్లిదండ్రులకు సూచించడంతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో రెండు సంవత్సరాలు పాటు బాలుడు ఇంటికే పరిమితమై నరకయాతన అనుభవించాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో వైద్యులకు వివరించాడు. దీంతో వైద్యులు ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా హృదయ ఫౌండేషన్ వైద్యులు గోపినాథ్, థామస్, డా. సాయిరాంలు కలిసి బాలుడి గుండె ఆపరేషన్ చేశారు. బాలుడు గుండె ఆపరేషన్ విజయవంతం కావడంతో బాలుడు తండ్రి కృష్ణయ్య, గ్రామ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వానికి వాస్తవ ఖాళీల నివేదిక ఇవ్వండి..

- మహబూబ్‌నగర్ కలెక్టర్, డీఈవోను కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టర్‌కు వినతి అందజేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి,నిరుద్యోగులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉపాధ్యాయ ఖాళీలలో మహబూబ్‌నగర్ జిల్లాలో అతి తక్కువ చూయించారని టీపీసీసీ అధికార ప్రతినిధి, పాలమూరు పునర్నిర్మాణ ఫోరం అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఈమేరకు మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్, డీఈవో రవీందర్‌ను కలిశారు. ప్రస్తుతం ఉన్న ఖాళీల కంటే 25శాతం ఖాళీలే చూయించారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసినా ఇదే పరిస్థితి ఉందని ఆరోపించారు. ఈసందర్భంగా నిరుద్యోగ యువతతో కలిసి మహబూబ్‌నగర్ కలెక్టర్, డీఈవోను కలిసి ఉన్న వాస్తవ ఖాళీలను ప్రభుత్వానికి పంపాల్సిందిగా కోరారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయ పదోన్నతులు ఇస్తే ఏర్పడే ఖాళీలను కూడా కలిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు.

అందరి గుండెల్లో చెరగని ముద్ర గద్దర్..

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గాయకుడు గద్దర్ సంస్మరణ సభకు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ గద్దర్ తన ఆటపాటలతో పాలకుల విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్య పరిచిన ప్రజాగాయకుడు అని వారు తెలిపారు.పల్లెపదాలతో పాటలు అందించిన ప్రజాకళాకారున్ని స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

రాజమూరిశ్రీనును పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు

దేవరకద్ర,ఆగస్టు 28 ప్రభాతవార్త: దేవరకద్రలో సోమవారం టీపీసీసీ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనును డీసీసీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి పరామర్శించారు. రాజమూరిశ్రీను తమ్ముడు రవిచంద్రవర్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మతిచెందారు.అయితే దేవరకద్రలో నిర్వహించిన ఆయన దశదినకర్మకు డీసీసీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రవిచంద్రవర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను కూడ ఆయన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యుద్ధవీరుడు సర్దార్ హనుమప్పనాయుడు..

మొదటిపేజీ తరువాయి భాగం..

సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, బీరెల్లి రమేష్ నాయుడు, సర్పంచ్‌లు మధునాయుడు,రాముడు, మాజీ జడ్పీటిసి మద్దిలేటి,వాల్మీకినాయకులు వైండింగ్ రాములు,సద్దలరాముడు,తిమ్మాపురం నారాయణనాయుడు,సంజీవనాయుడు,కుమారస్వామినాయుడు,సాయినాథ్‌రెడ్డి,కౌన్సిలర్ త్యాగరాజు,సత్యం,ఈదన్ననాయుడు, డీలర్ బ్రహ్మేశ్వరనాయుడు, ధర్మవరం నారాయణనాయుడు, స్థానిక గ్రామ వాల్మీకి నాయకులు వెంగళనాయుడు, ఎల్లన్న నాయుడు, లక్ష్మణనాయుడు, ఆంజనేయులు నాయుడు, నరసింహనాయుడు, మునిస్వామి నాయుడు, ప్రభాకర్‌నాయుడు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షంకోసం కొకుంట్ల,జీన్గరాలలో పూజలు..

మొదటి పేజీ తరువాయి భాగం..

బ్రహ్మోష్టకం మరియు వర్ణదేవయాగ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, ఉప సర్పంచ్ నీలినసింహ్ములు,మాజీ యంపీపీ గోపాల్,నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి,కిషన్‌రావు,గాండ్ల శ్రీకాంత్‌లతో పాటు వార్డు సభ్యులు,మహిళలు,యువకులు, భజన మండలి సభ్యులు,శివాలయం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.జీన్గరాలలో జరిగిన జలాభిషేకం పూజా కార్యక్రమంలో గుడి అధ్యక్షుడు గోవిందు, యాదగిరిరెడ్డి,నరసింహ్ములుగౌడ్,సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

7వతేదీన ఉట్టికొట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:హరినారాయణ బట్టడ్

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త : నారాయణపేట చౌక్ బజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో 7వతేదీన సాయంత్రం 4 గం.ల నుండి చౌక్ బజార్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి కన్వీనర్ హరినారాయణ్ బట్టడ్ ఉత్స

ఉద్యోగాలను క్రమబద్ధీకరించే దాకా పోరాటం

రాస్తారోకోలో నేతల ఉద్ఘాటన

ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న పోలీసుల

వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: రెండవ ఎఎన్‌ఎంల ఉద్యోగాలను క్రమబద్ధీకరించే దాకా పోరాటం ఆగదని ఏఐటియుసి, ఎఎన్‌ఎంల సంఘాల నేతలు ఉద్ఘాటించారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం సమ్మె శిబిరం నుంచి కొత్త బస్టాండ్ వరకు రెండవ ఎఎన్‌ఎంలు ర్యాలీగా వెళ్లి అక్కడ రోడ్డుపై బైఠాయించి సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష, ఎఎన్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ మాట్లాడారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమన్నారు. ప్రభుత్వం రోడ్లపాలు చేసిందని విమర్శించారు. రెండవ ఎఎన్‌ఎంల ఉద్యోగాలను క్రమ బద్ధీకరించాలని, కొత్తగా ఎఎన్‌ఎంల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ విధానంతో శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న అందరిని క్రమబద్ధీకరించి, ఆ విధానాన్నే రద్దు చేస్తామని కెసిఆర్ ప్రకటించారని, ఇప్పుడు మాట తప్పారన్నారు. గురుకుల, జూనియర్ కళాశాలలు తదితర శాఖలో కాంట్రాక్టు సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి,16 ఏళ్లుగా వైద్య సేవలుఅందిస్తున్న తమను పరీక్షలు రాస్తేనే క్రమబద్ధీకరిస్తామనటం అన్యాయమన్నారు. శాఖకో విధానం ఏంటని ప్రశ్నించారు.రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ప్రజల రాకపోకల తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని శాంతింపజేయడంతో రాస్తారోకో విరమించారు. అంతకు ముందు ధర్నా చౌక్ సమ్మె శిబిరం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఎఎన్‌ఎంనాయకులు కృష్ణవేణి,లక్ష్మమ్మ, స్వాతి, నిర్మల, జయంతి, వసంత, రమ, అరుణ, శివనీల పాల్గొన్నారు.

పేద ప్రజల బాంధవుడు సీఎం కేసీఆర్

-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త: పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని,తెలంగాణ రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం 3వ రోజు పాదయాత్రలో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లితాండ, వట్టిపల్లి, పెద్దూర్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని, 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతుబీమా,కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆసరా పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో సంక్షేమాలను అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు చేయనటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు. రైతుల అభివృద్ధి కోసం నూతన వ్యవసాయ పద్ధతుల పంటలమార్పిడి కోసంరూ.5వేల జనాభాకు రూ.30లక్షల వ్యయంతో రైతు వేధికలను ఏర్పాటు చేశారని, రైతులను పేద ప్రజలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముందుసుకొస్తుందన్నారు. సమావేశంలో డీసీసీబీ డరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్,ఎంపీపీకొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హన్మంతురావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డి,గ్రామాలసర్పంచ్‌లు,పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాద ఘటనపై ఫిర్యాదు

వెల్దండ, ఆగస్టు28 ప్రభాతవార్త: హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై చెర్కూర్ గేటు సమీపంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వస్తున్న కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారు మరో కారును ఓవర్ టెక్ చేయబోయి ఆర్టీసీ బస్సును ఢీకొన్న సంఘటన ఆదివారంసాయంత్రం చోటు చేసుకుంది.బస్సు డ్రైవర్ ఏదుల యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రాఖీల తయారీలో విద్యార్థులు

విద్యార్థులకు రాఖీల తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట,ఆగస్టు28 ప్రభాతవార్త: పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి సాధారణంగా మార్కెట్లో దొరికే రాఖీలకు భిన్నంగా పర్యావరణ రహితమైన రాఖీలను తయారు చేసి స్ఫూర్తి నింపారు. మండలంలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు క్రాఫ్ట్‌టీచర్ ప్రోత్సాహంతో విత్తన రాఖీల తయారీకి శ్రీకారం చుట్టారు. డబ్బులు వెచ్చించి ప్లాస్టిక్ రాఖీలు కొని పర్యావరణానికి హానిచేసే బదులు పర్యావరణానికి మేలు చేసే రాఖీలను తయారు చేసేందుకు విద్యార్థులు పూనుకున్నారు. పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు,తెలుగు భాషాఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్, క్రాఫ్ట్ టీచర్ కవిత ప్రోత్సాహంతో విద్యార్థులు విత్తన రాఖీలను తయారు చేశారు. మునగ విత్తనాలను సేకరించి విత్తన రాఖీలను తయారు చేశారు.పర్యావరణాన్ని చాటేలా విద్యార్థులు అందంగా రాఖీలను తయారు చేశారు. ఒకరికి ఒకరు రక్షగా నిలబడడమే కాకుండా ప్రకృతిని కూడా కాపాడాలన్న ప్రధాన ఉద్దేశంతో విత్తన రాఖీలను రూపొందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతో ఆలోచించాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

పోచమ్మ తల్లి బోనమెత్తిన గువ్వల అమల

లింగాల,ఆగస్టు28 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొని అందంగా అలంకరించిన అమ్మవారి బోనం కుండను తలపై ముందుగా గ్రామ దేవత అయిన బొడ్రాయిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పోతురాజుల విన్యాసాలతో, శక్తి పూజారి బైండ్ల గిరి దరువుకు మహిళలు పూనకాలతో ఊగిపోయారు. ఈ సందర్భంగా గువ్వల అమల మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. పంటలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ అరుణ, అచ్చంపేట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శైలజ,లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ హన్మంతురెడ్డి, నాయకులు, మాకం తిరుపతయ్య, కెటి తిరుపతయ్య, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపొందించాలి

ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్న దృశ్యం

ఉట్కూర్,ఆగస్టు 28 ప్రభాతవార్త: 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో నమోదు చేసి ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. సోమవారం ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్, పెద్దజట్రం గ్రామాలలో బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహిస్తుండగా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితా నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.ఈనెల 21న ప్రచురించిన ఓటరు లిస్ట్ ప్రకారం ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసి నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్‌కుమార్,ఎంపిడిఓ, బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయానికి భూమిపూజ

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు28 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ మట్ట శారదమ్మ గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాన్ని నాణ్యతగా, త్వరితగతిన నిర్మించి అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు టి.వెంకట్‌రెడ్డి, పరమేష్ గౌడ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

తహసీల్దార్ భానుకిరణ్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

భూత్పూర్,ఆగస్టు28 ప్రభాతవార్త: భూత్పూర్ తహసిల్దార్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన భానుకిరణ్‌ను సోమవారం తహసిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎస్టీ నాయకులు రాముర్రాథోడ్, ఆంజనేయులు నాయక్, తారునాయక్ పాల్గొన్నారు.

బేకరి ప్రారంభోత్సవంలో నేతలు

పారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్

భూత్పూర్,ఆగస్టు 28 ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో బిసినేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముత్యాల బాలప్ప కుమారులు ముత్యాల బ్రహ్మయ్య, ముత్యాల మధులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వర టీ పాయింట్ అండ్ బేకరిని నూతనంగా సోమవారం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు. పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఆగిరిసత్యం, బిజెపి రాష్ట్ర నాయకులు ఎగ్గని నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, దేవరకద్ర బాలన్న, రవిందర్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌కు ఇన్వర్టర్ ప్రదానం

కోయిల్‌కొండ,ఆగస్టు28 ప్రభాతవార్త: మండల పోలీస్ స్టేషన్‌కు మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సోమవారం ఇన్వర్టర్‌ను ప్రధానం చేశారు. మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పోలీస్ స్టేషన్‌కు ఇన్వర్టర్ ప్రధానం చేయడంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాఠశాలల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు వెంకటాచారి, కనకయ్య, నరెందర్‌జీ, జి. రాజేష్, రాంచందర్ నాయక్, వెంకట్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

ఇన్వర్టర్‌ను ప్రదానం చేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే మర్రి వివాదస్పద వ్యాఖ్యలపై జిల్లా అదనపు ఎస్పీకి ఫిర్యాదు

- ఎమ్మెల్యే మర్రి చేసిన వ్యాఖ్యలను ఉపసహరించుకోవాలి.. ఉపసంహరించుకోకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి
- తెల్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు, ఎమ్మెల్యే మర్రిపై కేసు నమోదు

జిల్లా అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు28 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బొప్పాల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, కాగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ మరియు తెల్కపల్లి ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి గ్రామంలో మాట్లాడుతూ మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డిపై విమర్శలు చేయడంతో అక్కడ ఉన్న గ్రామస్తులందరు అభివృద్ధి అంతా నాగం జనార్ధన్‌రెడ్డి హయంలోనే జరిగిందని ఎమ్మెల్యేను నిలదీయ డంతో అసహనంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కాల్చి పాడే స్తామంటూ పేర్కొడం జరిగిందని, అభివృద్ధి సంక్షేమాన్ని గురించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని, కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా ఎమ్మెల్యే వ్యవహరి స్తుందని రాకొండ గ్రామంలో కూడా సర్పంచ్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఆయనను వ్యాపారానికే పరిమితం చేస్తూ నియోజకవర్గం నుంచి తరిమికొడుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లోను ఆయనను బహిష్కరించడంఖాయమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. వెంటనే ఆయనపై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు నారాయణగౌడ్, సుల్తాన్, భీముడు, రాములు, పర్వతాలు, సత్యం, అహ్మద్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగం శశిధర్‌రెడ్డి

ఎర్రవల్లి కొత్త మండలంగా ప్రభుత్వం జిఓ విడుదల

- రెవెన్యూ జాయింట్ సెక్రెటరీ రాంసింగ్.. ఎమ్మెల్యే అబ్రహాంకు జిఓ కాపీ అందజేత
- హర్షం వ్యక్తం చేస్తున్న కొత్త మండల గ్రామాలలోని ప్రజలు, నాయకులు

ఇటిక్యాల,ఆగస్టు 28 ప్రభాతవార్త: ప్రజలకు సౌకర్యార్థంగా పరిపాలన ఉండేందుకు ఇబ్బందులు లేకుండా కార్యాలయాలకు వెళ్లి ప్రజలకు కావలసిన పనులను చేసుకుని వచ్చేందుకుగాను ప్రభుత్వం కొత్త మండల ఏర్పాటు కోసం నిర్ణయించింది. అందులో భాగంగా ఇటిక్యాల మండలంలోని దినదినం అభివృద్ధి చెందుతున్న జాతీయ రహదారి వెంట ఉన్న ఎర్రవల్లి గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వం జిఓ నం. 126ను విడుదల చేసి జిఓ కాపీని రెవెన్యూ జాయింట్ సెక్రెటరీ రాంసింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు అందజేశారు. ఎర్రవల్లి కొత్త మోడల్‌లాగా ఏర్పాటు చేయాలని గత ఏడాదిలో అచలపక్షంగా ఏర్పడి పాదయాత్ర నిరవధిక దీక్షలు వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అంతేకాక ఎర్రవల్లి మండలం ఏర్పాటుకు ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం, ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వంటి నేతల దృష్టికి ఆయా పార్టీల నాయకులు తీసుకెళ్లారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఇదివరకే అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ దృష్టికి కూడా తీసుకెళ్లి ఎర్రవల్లి కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం కొత్తగా ఎర్రవల్లి మండలం ఏర్పాటు ముఖ్యమంత్రి దృష్టికి, సంబంధిత మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుపోయి మండల ఏర్పాటు కొరకు తనవంతు కృషి చేశారు. ఎర్రవల్లి కొత్త మోడల్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే అబ్రహం ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా 15 గ్రామాల ప్రజలు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఎర్రవల్లి కొత్త మండల ఏర్పాటుకు జిఓ విడుదల చేయగా 11 రెవెన్యూ గ్రామాలతో ఏర్పాటు చేశారు. ఇందులో బి. వీరాపురం, పుటాన్‌దొడ్డి, ఆర్.గార్లపాడు, కారపాకుల శాసనూల్, ధర్మవరం, కొండేరు, వేముల, తిమ్మాపురం, బట్ల దిన్నె,వల్లూరు రెవెన్యూ గ్రామాలను ప్రభుత్వం గుర్తించింది. కొత్త ఎర్రవల్లి మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండనున్నాయి. గత ఏప్రిల్ నెలలోనేకొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు గజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. సాయంత్రం సమయంలో నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, రాగన్న,కృష్ణసాగర్ తదితరులు బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు.

ఎమ్మెల్యేకు జిఓ కాపీని అందజేస్తున్న రెవెన్యూ జాయింట్ సెక్రెటరీ రాంసింగ్

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

మహబూబ్‌నగర్ కలెక్టర్ ఎదుట ధరాన్న నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు28, ప్రభాతవార్త: అసెంబ్లీ సాక్షిగా మేడే రోజుభవన నిర్మాణ కార్మికులకు లక్ష బైకులు, స్కూటీలు పంపిణీ చేస్తామని మంత్రి మల్లారెడ్డ చెప్పారని, కానీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కరుమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు బైకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెలరాములు,వరద గాలన్నలు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలోని 54రకాల కార్మికులు క్లెయిమ్స్‌కు దరఖాస్తు చేసుకొని ఏండ్లు గడుస్తున్నా నష్టపరిహారం ఇవ్వలేదని చెప్పారు. 55ఏండ్లు దాటిన ప్రతికార్మికుడికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని,వారి పిల్లలకు స్కాలర్ షిప్పులు, చదువులకు లోన్లు, పెండ్లి కానుక రూ.30వేల నుంచి లక్ష రూపాయలకు పెంచాలని,ప్రమాద బీమా రూ.6లక్షలనుంచి రూ.10 లక్షలకు సాధారణ మరణం రూ.లక్ష30వేల నుంచి 5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈమేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో శంకర్, ఏసీఎల్ యాదయ్యకు వేర్వేరుగా అందజేశారు. డిమాండ్లు పరిష్కరించని యెడల వచ్చేనెల 5న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్‌కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వరద లక్ష్మయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, రవికుమార్, వెంకటేశ్, హనుమంతు, గోపాల్, అంజి,చంద్రయ్య, బుడ్డన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ నాగర్‌కర్నూల్ ఆగమవుతోంది

- మూడు గంటల కరెంట్ కావాలా? 24 గంటలు కరెంట్ కావాలో నిర్ణయించుకోవాలి
- మూడో రోజు పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి


ఎమ్మెల్యేకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ నాగర్‌కర్నూల్ ప్రజలు ఆగమవుతారని, మూడు గంటల కరెంట్ వాళ్ల పాలన కావాలో లేక 24 గంటలు కరెంట్ వాళ్ల పాలనలో నిర్ణయించు కోవాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతికి మళ్లీ అధికారమిస్తే మన నోట్లో మనమే మట్టికొట్టుకున్నట్లు అవుతుందన్నారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేసిప్త అన్నాడంట అట్ల ఉంది కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి 50ఏండ్లు అధికారమిస్తే కటిక పేదరికం, తినడానికి తిండి లేక, తాగడానికి నీళ్లు లేక ప్రజలు వలస బాట పట్టిన విషయాన్ని మరిచారని ఆయన గుర్తు చేశారు.కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అలాంటి దుస్థితి మనకు ఎక్కడ కనిపించడం లేదన్నారు. మూడు రోజు సోమవారం పదేళ్ల ప్రజా ప్రస్తానంలో మర్రన్న పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తెల్కపల్లి మండలంలోని వట్టిపల్లి తాండ, వట్టిపల్లి, పెద్దూర్, పెద్దపల్లి గ్రామాల్లో 15 కిలో మీర్ల మేర పాదయాత్ర చేపట్టారు. వట్టి గ్రామంలో రైతు వేధిక, బస్టాండ్, హైమాక్స్ లైట్లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆలేరు-వట్టిపల్లి తాండ మార్గ మధ్యలో మిరప చేనులో ఎమ్మెల్యే దంతే కొట్టారు.రైతులు ఏర్పాటు చేసుకున్న చేపల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012లో రాజకీయాల్లోకి వచ్చి 2014 నుంచి 2018, 2018 నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతూ నియోజకవర్గంలో చేపట్టినఅభివృద్ధి కార్యక్రమాలను,చేయాల్సిన కార్యక్రమాలను తెలుసుకోవాలనే ప్రజా ప్రస్థాన పాదయాత్రను చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బోనాలతో బతుకమ్మలతో ఘనంగాస్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రజా ప్రస్థానంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

● గద్వాల జిల్లా అదనపు ఎస్పీ రవి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎస్.రవి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మందిబాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్‌జిల్లా అదనపు ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నాయకులు

ఈటెల రాజేందర్‌ను కలిసి సన్మానిస్తున్న దృశ్యం

మక్తల్,ఆగస్టు 28 ప్రభాతవార్త: హైదరాబాద్ శామీర్‌పేటలోని మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు. నియోజకవర్గం ముఖ్య నాయకులు ఈసందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం వారితో చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ చేరికల కమిటి ఛైర్మన్‌గా ఉన్న ఈటెల రాజేందర్ మక్తల్ నియోజకవర్గంపై నజర్ పెట్టి గెలిచే వారికి టికెట్ కేటాయించే విధంగా బిజెపిని అధికారంలోకి తెచ్చే విధంగా మక్తల్ తరపున ప్రయత్నం చేస్తామని జెండా ఎగురవేస్తామని ఈటెలకు వారు తెలిపారు. మండలఅధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, సోమశేఖర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, బాల్‌చేడ్, మల్లికార్జున్, ఎంపిటిసిరంగప్ప, నలెనర్సప్ప, కల్లూరి నాగప్ప, కనకరాజుతో పాటు మరికొంతమంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి ఉత్సవ కరపత్రం విడుదల

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: నారాయణపేట చౌక్ బజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో 7వ తేదీన సాయంత్రం 4 గం.ల నుండి చౌక్ బజార్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మిత్ర మండలి కన్వీనర్ హరినారాయణ్ బట్టడ్ ఉత్సవ కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీ ఉదయం 10 గం.లకు పూజా కార్యక్రమం సాయంత్రం4గం.లనుండి ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటుందని పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్యాలు చేసేం దుకు వేషధారణలు సిద్ధం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆనంద్ భట్, ప్రకాష్‌బట్టడ్, ఆనంద్‌పసారి, సిద్ధివెంకట్రాములు, నికేతన్, శివ కుమార్, లక్ష్మణ్, నారాయణ, యాబన్న, చౌదరి, రవి పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఆలన్న యువ ఉద్యోగ యాప్ బ్రోచర్ విడుదల

భూత్పూర్,ఆగస్టు28 ప్రభాతవార్త: నియోజకవర్గ నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం చేసి వారిని ప్లేస్‌మెంట్ చేసే దిశగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరుద్యోగుల కోసం ఓ కొత్త యాప్ ఆలన్న యువ ఉద్యోగ యాప్ పేరిట యాప్ బ్రోచర్‌ను బిఆర్‌ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు బాలకోటి, మండల యువత ఉపాధ్యక్షులు గడ్డం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో ఇతర నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూరు నారాయణగౌడ్, బోరింగ్ నర్సింహులు, మైనార్టీ నాయకులు మొహ్మద్ అహ్మద్, ఎండి యాసిన్, ఇతర నాయకులు రామ్, భీమస్వామి, మునయ్య, గడ్డం నర్సింహ, మాల వెంకటేష్ పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందు సేవించి మహిళ ఆత్మహత్య

ఉప్పునుంతల,ఆగస్టు 28 ప్రభాతవార్త: మండలంలోని తాడూరు గ్రామానికి చెందిన గున్నమోని మల్లమ్మ (45) అనే మహిళ సోమవారం సాయంత్రం క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. భర్త తిరుపతయ్య, కొడుకు కలిసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో మృతురాలు మల్లమ్మ క్రిమిసంహారక మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో చుట్టుపక్కల వారు గమనించి వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి భర్త తిరుపతయ్యతో పాటు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్లు గ్రామస్తులు వివరించారు.

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చరిత్రాత్మకం

- మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు28, ప్రభాతవార్త: దళిత గిరిజనుల అభివృద్ధికి చేవేళ్ల ప్రజా గర్జన బహిరంగ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చరిత్రాత్మకమని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్ ఆధ్వర్యంలో పూలమాల వేసి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డిక్లరేషన్ ఉందని,అట్టడుగు వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్,సంజీవ్‌ముదిరాజ్, నియోజకవర్గ నాయకుడు ఎన్‌పీ వెంకటేశం, టీపీసీసీఅధికార ప్రతినిధిగాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జహీర్‌అక్తర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతా రాఘవేందర్‌రాజు,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, మాజీ మహిళా జిల్లా అధ్యక్షురాలు అనితా మధుసూదన్‌రెడ్డి,నాయకులు సిరాజ్‌ఖాద్రి, లక్ష్మీనారాయణ, ఫయాజ్, బాలచందర్‌గౌడ్, లక్ష్మణ్‌యాదవ్, రాములు యాదవ్, చంద్రశేఖర్, ముకుందం రమేశ్,అవేజ్, శ్రీనివాస్‌గౌడ్,కొండా జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

ఓటరు జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 28 ప్రభాతవార్త: సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో తహసిల్దార్‌లు, సెక్టోరియల్ అధికారులతో పోలింగ్ స్టేషన్ వివరాలు, ఓటరు జాబితాపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని వివిధ రూట్లలో ఎంత మంది బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈనెల21 విడుదలైన డ్రాఫ్ట్ జాబితా ప్రకారం వాటిలో ఓటర్ల వివరాలు నమోదు మార్పులు, చేర్పులు గురించి అడిగి తెలుసుకున్నారు. డబుల్ ఓటర్లు లేకుండా కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి సర్వేకు వెళ్లినప్పుడు 18 సంవత్సరాల పైబడిన వారిని తప్పక నమోదు చేయాలన్నారు. ఇంటిలో ఉన్నారా లేదా ఎక్కడికైనా షిఫ్ట్ అయ్యారా తదితర వివరాలు నమోదు చేసి మరణించిన ఓటర్లు ఉంటే వారి డెత్ సర్టిఫికెట్ తీసుకుని ఓటరు జాబితాలో వారిపేరు తొలగించాలన్నారు. ప్రతి బిఎల్‌ఓ ఇంటింటి సర్వేలోపూర్తి సమాచారం సేకరించి తప్పులు లేకుండా ఓటరుజాబితా నమోదు చేయాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్, తహసిల్దార్ రణప్రతాప్‌సింగ్,ఖలీల్ అహ్మద్, ఏఈ ఇరిగేషన్, వెంకట్రావ్, ఎంపిడిఓ రామకోటి, ఏఓ,ఆర్డీఓ ఆఫీస్, ఎన్. ప్రసాద్, విజయకుమార్,నారాయణ డిటి మధుసూదన్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

రెట్టింపు ఉత్సాహంలో పని చేయాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ● విశిష్ట సేవలకు అవార్డులు ప్రదానం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త: రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కలెక్టర్ జి రవినాయక్ సూచించారు. రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలందించిన అడ్డుకుల టోల్‌గేట్ చీఫ్ దీపిక, ఎంవీఐ నరేశ్,డీఎంఅండ్ హెచ్‌వో కృష్ణ, డీఈవో రవీందర్,పీయూ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ లక్ష్మయ్య, బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆరినేటర్ సుహాసిని, వీహెచ్‌పీ ప్రతినిధి లక్ష్మీనారాయణ,మైనార్టీ ఫ్రెండ్స్ అసోసియషన్ సభ్యులకు సోమవారం కలెక్టర్ తన చాంబర్‌లో సర్టిఐకెట్లను ప్రదానం చేశారు. రెడ్ క్రాస్ సామాజిక సేవలు మరిత విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, కోశాధికారిజగపతిరావు,అశ్విని చంద్రశేఖర్,ఎస్ చంశ్రేఖర్,సిబ్బంది అంజయ్య, వసుంధర,వెంకటేశ్, రవికుమార్, నవీన్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న కలెక్టర్ రవినాయక్

అంత్యక్రియలకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త : రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి మంచాల వెంకటమ్మ(55) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంబంధించి బీఆర్‌ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి బాధిత కుటుంబానికిప్రగాఢ సానుభూతిని తెలిపి,రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు సోమవారం బాధితకుటుంబ సభ్యులను అభిమన్యు యువసేన సభ్యులు పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలోసర్పంచ్ మంచాలకృష్ణయ్య,మంచాల జ్యోతి, మంచాల నర్సింహులు, మల్లేష్,నరిగే యాదయ్య,అజీమ్, మంచాల ప్రేమ్‌కుమార్, శాంతయ్య, బాలరాజు, మల్లేశ్, చెన్నయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

రాఖీల తయారీలో విద్యార్థులు

చిన్నచింతకుంట,ఆగస్టు28 ప్రభాతవార్త: పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి సాధారణంగా మార్కెట్లో దొరికే రాఖీలకు భిన్నంగా పర్యావరణ రహితమైన రాఖీలను తయారు చేసి స్ఫూర్తి నింపారు. మండలంలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు క్రాఫ్ట్‌టీచర్ ప్రోత్సాహంతో విత్తన రాఖీల తయారీకి శ్రీకారం చుట్టారు. డబ్బులు వెచ్చించి ప్లాస్టిక్ రాఖీలు కొని పర్యావరణానికి హానిచేసే బదులు పర్యావరణానికి మేలు చేసే రాఖీలను తయారు చేసేందుకు విద్యార్థులు పూనుకున్నారు. పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తెలుగు భాషాఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్, క్రాఫ్ట్ టీచర్ కవిత ప్రోత్సాహంతో విద్యార్థులు విత్తన రాఖీలను తయారు చేశారు. మునగ విత్తనాలను సేకరించి విత్తన రాఖీలను తయారు చేశారు. పర్యావరణాన్ని చాటేలా విద్యార్థులు అందం గా రాఖీలను తయారు చేశారు. ఒకరికి ఒకరు రక్షగా నిలబడడమే కాకుండా ప్రకృతిని కూడా కాపాడాలన్న ప్రధాన ఉద్దేశంతో విత్తన రాఖీలను రూపొందించినట్లుఉపాధ్యాయులు తెలిపారు. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతో ఆలోచించాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త: రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతిచెందిన ఘటన జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకున్నది. జడ్చర్ల మున్సిపాలిటీలోని శాంతినగర్‌కు చెందిన హనుమంతు (60) సోమవారం సాయంత్రం జడ్చర్లలోని సిగ్నల్ వద్ద రైలు దాటుతుండగా అదే సమయంలో సికింద్రాబాద్ నుంచి కర్నూల్ వెళ్తున్న రైలు రావడంతో హనుమంతును ఢీకొన్నది. దీంతో హనుమంతుకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన స్థానియకులు రైల్వే పోలీసులకు తెలుపడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. గేటు వేసిన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సాయిచంద్ కుటుంబానికి ఆర్థిక సాయం

అమరచింత,ఆగస్టు 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆట పాటల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు దివంగత నేత సాయిచంద్ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ఆర్థిక సహాయ చెక్కులను సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోసాయిచంద్ స్వగృహంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ విప్, బాల్క సుమన్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సాయిచంద్ తండ్రి వెంకట్‌రాములుకు రూ.25 లక్షలు, సాయిచంద్ సోదరికి రూ. 25 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు అమరుడు సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో సభలు పెట్టిన సాయిచంద్ ఆట,పాట ద్వారా ప్రజలను చైతన్యం కలిగించిన వ్యక్తిగా ఆదర్శంగా నిలిచారని ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు,సాయిచంద్‌కు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా పదవి ఇచ్చారని సాయిచంద్ అకాల మరణం తెలంగాణ కళాకారులకు, టిఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని వారన్నారు. భవిష్యత్తులో సాయిచంద్ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్, ఆత్మకూర్ మార్కెట్ ఛైర్మన్,ఎస్ఎరాజు,టిఆర్‌ఎస్ పార్టీపట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులుగౌడ్, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, టిఆర్‌ఎస్ నాయకులు,చిన్న బాలరాజు,మహిపాల్,రాజ్‌కుమార్, టిఆర్‌ఎస్‌వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, నరేష్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాయిచంద్ తండ్రికి ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

మన్యంకొండలో అఖండ విష్ణు సహస్రపారాయణం

- 24 గంటలు పారాయణ పఠనం
- కొనసాగుతున్న శాంతిహోమం
- నేడు ప్రారంభం కానున్న అఖండదీపారాధన

దేవరకద్ర,ఆగస్టు 28, ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వ రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం అఖండ విష్ణు సహస్రపారా యణ పఠన పూజా కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఏడాది దేవ స్థానంలో అఖండ విష్ణు సహస్రపారాయణ పఠన పూజా కార్యక్ర మాన్ని 24 గంటలపాటు పఠించడం ఆనవాయితీ వస్తుంది. అందు లో భాగంగానే ఈ ఏడాది కూడ ఆ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం సా ప్రదాయరీతిలో ప్రారంభించారు. దేవాలయంలోని శ్రీ హనుమద్దాసుల మంటపంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి ,అర్చకులు,వేధ పండితులు,పారాయణాన్ని పఠించనున్నారు.

కొనసాగుతున్న శాంతిహోమం...

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో ప్రారంభమైన శాంతిహోమం కార్యక్రమాన్ని పురోహితులు ప్రతిరోజు సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించనున్నారు. అలాగే బుధ,గురు,శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,అర్చకులు,వేధపండితులు, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నాంటున్నారు. ఈ సందర్భంగా విశేషమాసాన్ని పురస్కరించుకొని మన్యంకొండకు స్వామి దర్శనానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు.

నేడు వీరభద్రస్వామి అఖండదీపారాధన ప్రారంభం

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి అనుబంద దేవాలయమైన శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం రాత్రి నుండి అఖండదీపారాధన పూజా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి క్షేత్రపాలకుడైన శ్రీ వీరభద్రస్వామి వారి అఖండదీపారాధన పూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో బాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారా అఖండదీపారాధన పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ప్రారంభించనున్నారు. దీనికి గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు 41 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని దేవస్థానంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారు.

మన్యంకొండలో పారాయణాన్ని పఠిస్తున్న భక్తులు

అలంకరణలో సుదర్శనపెరుమాళ్ళు

ఘనంగా బోనాల పండుగ

● పలువురిని ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు

లింగాల,ఆగస్టు 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మట్టితో తయారు చేసిన కుండలను అందంగా అలంకరించి, మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై ఎత్తుకుని ముందుగా గ్రామ దేవత అయిన బొడ్రాయి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పురవీధుల గుండా బోనాలతో ర్యాలీగా వచ్చి అక్కడ నుండి పోచమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు బోనాల ఉత్సవాల్లో పోతురాజు విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా శక్తి పూజారి బైండ్ల గిరి దరువుకు బోనాల ముందు మహిళలు పూనకాలతో ఊగిపోయారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసిపంటలు బాగాపండాలని భక్తులు కోరుతున్నారు. బోనాల ఉత్సవాల్లో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మాజీ జడ్పీటికి మాకం తిరుపతయ్య, జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య, బిఆర్‌ఎస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో మహిళలు, పోతురాజుల విన్యాసాలు